నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 22 నవంబర్ 2023 | ADILABAD | పేజీలు : 8
WEDNESDAY, NOVEMBER 22, 2023 | | PAGES

## ఊళ్లలో గొడవలైతయ్..

మాది ఆదిలాబాద్ మండలం తంతోలి. మా కుటుంబానికి పన్నెండెకరాల భూమి ఉన్నది. మా తండ్రి హయాంలో నాటి సర్కారోళ్లు సౌకర్యాలు కల్పించక, సగం భూమి పడీతుగానే ఉండేది. ఇక సీఎం కేసీఆర్ శ్రద్ధతోని వ్యవసాయానికి మంచి రోజులు వచ్చినయ్. మా భూమికి వచ్చిన రైతుబంధు డబ్బులతోని సాగునీటి సౌకర్యం కల్పించికున్నం. 5 హెచ్‌పీ మోటరుతోని తడులిస్తున్నాం. ఇక ధరణితోని మాకు ఏ సమస్యా రాలేదు. నాడు చిన్న పనికైనా పట్వారీ దగ్గరికి వెళ్లి పహణీ తీసుకోవాల్సిన అవసరం ఉండేది. ఇపుడు కొత్త పాసుపుస్తకాలు, ధరణి వలన రైతుల భూములకు పూర్తి రక్షణ వచ్చింది. ఒక వేళ కాంగ్రెసోళ్లు అన్నట్లు కౌలురైతు కాలమ్ తీసుకువస్తే గ్రామాల్లో గొడవలు పెరుగతయ్. వాళ్లు చేసే పని ఏ ఒక్కటీ సక్కగ ఉండదు. మాటలు మాత్రం మస్తు చెప్పుతది. వాళ్లనే నమ్మితే ఎవుసం నడిసంద్రంలో మునిగినట్లే. ప్రతి రైతు కుటుంబం ముఖంలో చిరునవ్వు ఉన్నదంటే నిస్సందేహంగా సీఎం కేసీఆరే కారణం. రైతురాజ్యం అంటే ఏంటో ఆయనే చూపించిండు.


**- టింగ్రె సాయికుమార్, రైతు**



## కాంగ్రెసోళ్లు కరెంటియ్యరు..

మాది ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గుబిడి. మా కుటుంబానికి పన్నెండెకరాల భూమి ఉంది. చక్కగా మూడు పంటలు తీస్తున్నం. నాకు ఇప్పుడు 65 ఏండ్లు. గతంలో పరిస్థితి కళ్లారా చూసినోన్ని. సీఎం కేసీఆర్ వచ్చినంకనే రైతుల బతుకులు బాగుపడినయ్. ఎవుసానికి 24 గంటల కరెంటు ఇస్తున్నరు. దీంతోనే రైతులందరం పెన్‌గంగ, బోర్ల నుంచి పంటలకు నీళ్లిచ్చుకుంటున్నం, ఇంతవరకు ఎన్నడూ 10 హెచ్‌పీ మోటర్లు వాడింది లేదు. అవ్విటితోని ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పడుతది. అవ్వి మాటిమాటాకి కాలిపోతయి. గిప్పుడు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లతోని ఏ సమస్యా లేదు. ఎవుసానికి 3 గంటలే చాలని రేవంత్ రెడ్డి అనడం చూస్తుంటే ఆయనకు రైతులంటే ఎంత చులకనో తెలుస్తున్నది. రైతులకు మంచి జరిగిందంటే అది ఒక్క సీఎం కేసీఆర్‌తోనే. ఇన్నేండ్లల్లో నేను చూసిన లీడర్లలో ఆయన కంటే గొప్పోళ్లు లేరు.

**-గడ్డం భూమారెడ్డి, రైతు, గుబిడి, భీంపూర్ మండలం**



# ధరణి పోతే అరిగోసే..

**'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన**

.. మధ్యపేజీలో

**"దశాబ్దాల భూ సమస్యలకు** పరిష్కారం చూపుతున్న ధరణిపై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నది. పైసా ఖర్చులేకుండా సులభంగా.. వేగంగా.. పారదర్శకంగా రిజిస్ట్రేషన్‌లు సాగుతుంటే ఓర్వలేక పోతున్నది. అధికారంలోకి రాంగనే ఆ పోర్టల్‌ను ఎత్తేస్తమని చెబుతున్నది. గదే జరిగితే పటేల్, పట్వారీ వ్యవస్థకు మళ్లా బీజం పడుతది. దోపిడీ మొదలైతది. పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తరు. కాసులిస్తే భూ రికార్డులు సైతం తారుమారు చేస్తరు. మళ్లా కొట్లాటలు మొదలైతయి. ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది.'' అని రైతులు మండిపడుతున్నారు. హస్తం నేతల రోజుకో ప్రకటనపై వారంతా ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని, రైతుపక్షపాతి అయిన బీఆర్‌ఎస్‌కే అండగా నిలుస్తామని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- ఆదిలాబాద్, నవంబర్ 21**
**(నమస్తే తెలంగాణ)**

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు భీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు




# 10 హెచ్‌పీ.. తడికి మోపెడు..

**పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర**

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతో బతుకులు ఆగమవుతాయని ఆగ్రహం

.. మధ్యపేజీలో

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది..** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు పోయి మూడు గంటల విద్యుత్ వస్తది. ఈ మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు. ఫలితంగా పంటలు ఎండి, భూములు నెర్రలువారి దిగుబడులు తగ్గుతయ్. పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు కాడి వదిలేసే పరిస్థితులు వస్తాయి. మన వద్ద సాధారణంగా 3,5 హెచ్‌పీ మోటర్ వాడుతం. కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబుతున్నరు. ఈ పెద్ద మోటర్ కొనాలంటే మోటర్, పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీలకు కలిపి రూ.ఒక లక్షకుపైగా డబ్బులు అవుతాయి. ఈ డబ్బులు ఎవరిస్తరు. కాంగ్రెసోళ్లు చెప్పడం తప్పా ఇవ్వరు. మరీ రైతన్నలే భరించాలి. వీటిని కొనాలంటే అప్పులు చేయాలి. లేకపోతే భూములు అమ్ముకోవాలి. పాత మోటర్లను తుక్కు కిందికే అమ్మాలి. ఇంకా.. పంట నష్టం వస్తది. పెద్ద మోటర్లతో అదనపు భారం పడి తడిసి మోపెడు అవుతది. దీనికితోడు ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి కాలిపోయే దుస్థితి ఉంది. వీటన్నింటికంటే కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వకుంటే సరిపోతుందని రైతన్నలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



**- ఆదిలాబాద్, నవంబర్ 21**
**(నమస్తే తెలంగాణ)**

..2లో

# ఐటీ దాడుల కలకలం



తాండూర్ మహేశ్వరి జిన్నింగ్ మిల్‌లో సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు

- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సోదాలు
- ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసిన అధికారులు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లావాదేవీలపై ఆరా
- పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారుల ప్రకటన

# ప్రచార కోలాహలం

- క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసాలను ఎండగడుతూ ప్రచారం
- జయహో బీఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తుతున్న పల్లెలు

.. లోపలి పేజీల్లో

ఎదులాపురం : ఆదిలాబాద్‌లోని ఓ షాపులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఉట్నూర్ : ప్రచారం చేస్తున్న ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్





తాంసి : తలమడుగు మండలంలోని చర్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్